**Movie:** Goodachaari 116 (1967) **Song:** Yerra Buggala Meeda Manasaite **Lyricist:** C Narayana Reddy

**Singers:** Ghantasala, P Suseela **Music Director:** T Chalapathi Rao

---

ఎర్రా బుగ్గల మీద మనసైతే నువు ఏం చేస్తావోయ్ సోగ్గాడా ॥2॥

ఎర్రా బుగ్గల మీద మనసుంది కాని ఇందరిలో ఏం బాగుంటుంది ॥2॥

మొక్కజొన్న తోటలోన కలుసుకుంటవా మక్కువంత ఒక్కసారి తెలుసుకుంటవా

మొక్కజొన్న... తోటలోన... ॥2॥

మొక్కజొన్న తోటలోన కలుసుకుంటవా మక్కువంత ఒక్కసారి తెలుసుకుంటవా

మొక్కజొన్న తోటలోన మక్కువంత తెలుసుకుంటే నక్కి ఉన్న నక్కలన్నీ నవ్వుకుంటయే

ఎర్రా బుగ్గల మీద మనసైతే నువు ఏం చేస్తావోయ్ సోగ్గాడా

ఎర్రా బుగ్గల మీద మనసుంది కాని ఇందరిలో ఏం బాగుంటుంది

కాకినాడ రేవుకాడ కలుసుకుంటవానా కళ్లలోని బాసలన్నీ తెలపమంటవా

కాకినాడ... రేవు కాడ... ||2||

కాకినాడ రేవుకాడ కలుసుకుంటవానా కళ్లలోని బాసలన్నీ తెలపమంటవా

కాకినాడ రేవు కాడ కళ్లు కళ్లు కలుపుకుంటే ఒడలోని నీటుగాళ్లు ఊరకుంటరా

ఎర్రా బుగ్గల మీద మనసైతే నువు ఏం చేస్తావోయ్ సోగ్గాడా

ఎర్రా బుగ్గల మీద మనసుంది కాని ఇందరిలో ఏం బాగుంటుంది

గండిపేట చెరువుకాడ కలుసుకుంటవా కలుసుకొని గుండె లోతు తెలుసుకుంటవా

గండిపేట... చెరువు కాడ... ||2||

గండిపేట చెరువుకాడ కలుసుకుంటవా కలుసుకొని గుండె లోతు తెలుసుకుంటవా

గండిపేట చెరువు కాడ గుండెలోతు తెలుసుకుంటే గండు పులులు పొంచి పొంచి గాండ్రుమంటయే

ఎర్రా బుగ్గల మీద మనసైతే నువు ఏం చేస్తావోయ్ సోగ్గాడా

ఎర్రా బుగ్గల మీద మనసుంది కాని ఇందరిలో ఏం బాగుంటుంది

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy